కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 24 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 235, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ప్రియాంక చిత్రపటానికి పాలాభిషేకం



2

ఏపీలో కొత్తవారికి...

## పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ



2

# కాంగ్రెస్‌లో ఇక ప్రియాంక శకం!

**వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక**

**తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి**

**ప్రియాంక గెలుపుతో**

**దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల సంబరాలు**

**రికార్డ్ మెజారిటీపై సీఎం రేవంత్ హర్షం**

**వయనాడ్ నవంబర్ 23(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ పార్లమెంటులో దేశంలోని అణగారిన బలహీనవర్గాల గొంతుకను అవుతానని ప్రకటించారు. తన అన్న కన్నా మెజారిటీ అధికంగా అందించినందుకు ఆమె పార్లమెంటు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ ..మిగతా 2లో



# దేశంలో పరాన్నజీవిగా కాంగ్రెస్





**ప్రపంచంలోనే ఏ శక్తి కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 తీసుకు రాలేరు**

- మహాయుతి కూటమికి మోదీ అభినందనలు
- రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం
- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిన హేమంత్ సోరెన్
- కాంగ్రెస్ అబద్ధాలు ప్రజలు నమ్మలేదన్న ప్రధాని

**న్యూఢిల్లీ నవంబర్ 23(నిఘా న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన బీజేపీ నేతలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పరాన్న జీవిగా మారిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఇతర రాష్ట్రాలు ముఖ్యమంత్రుల ప్రచారం సైతం బిజెపిని నిలువరించడంలో ఉపయోగపడలేదని ఆయన అన్నారు. కాశ్మీర్‌లో 3 ఆర్టికల్ 370 ప్రపంచంలోని ఏ శక్తి ..మిగతా 2లో

కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది

## ఫార్మా సిటీ కాదు

**సీఎం రేవంత్ క్లారిటీ**

**వామపక్ష నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ భేటీ**



**హైదరాబాద్ నవంబర్ 23 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్పీ, సీపీఐ (ఎంఎల్ – లిబరేషన్) తదితర పార్టీల నాయకుల ప్రతినిధి బృందం సీఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తుచేశారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు. "రేవంత్ ఇంట్లో 4 గంటలపాటు అదానీ!: రాహుల్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న" సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదని సీఎం చెప్పారు. ఉపాధికి ..మిగతా 2లో

ఏ ఎన్నిక జరిగినా...

## బీజేపీదే విజయం

**మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ నవంబర్ 23(నిఘా న్యూస్):** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని మహారాష్ట్ర, జార్కండ్‌లో కలిపి కాంగ్రెస్‌కు ..మిగతా 2లో



## మెజార్టీ వర్గానికే సీఎం దక్కాలని లేదు

**భారీ ఆధిక్యంలో మహాయుతి కూటమి**

**సీఎం ఏక్‌నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు**

**అజిత్ పవార్ పేరుతోనూ పోస్టర్లు**

**ముంబై నవంబర్ 23 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ కూటమి మహాయుతి కూటమి విజయ సంబరాల్లో ఉండగానే.. మహారాష్ట్ర సిట్టింగ్ సీఎం ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మహాయుతి కూటమి నుంచి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై అప్పుడే చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపుతున్నాయి. సీట్లు ఎక్కువ వస్తే సీఎం కావాలని లేదని షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కాక రేపుతున్నాయి. కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర అని షిండే శివసేన వర్గం బల్లగుద్ది మరీ చెబుతోంది. సీట్లకు, సీఎం పదవికీ సంబంధం లేదని, సీఎం పదవిపై మిగతా పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలతో కూటమిలో దుమారం రేగింది. మళ్లీ సీఎం షిండేనే అంటూ ఒకపక్క శివసేనలోని ..మిగతా 2లో





జనగాం ములుగు జిల్లాలలో...

## వంద శాతం సర్వే పూర్తి

**హైదరాబాద్ నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది ఈ కుల గణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు ..మిగతా 2లో



కాంగ్రెస్ చేతగాని తనంతోనే...

## బీజేపీ మనుగడ

ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు: కేటీఆర్

2

తెలంగాణలోనూ

## తిరుగుబాటు మొదలైంది

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు

మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు: బండి



2

## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య

ములుగు జిల్లాలో

మావోయిస్టుల ఘాతుకం

మృతుల్లో పంచాయతీ కార్యదర్శి, అతడి సోదరుడు

ఆందోళనకు దిగిన గిరిజన సంఘాలు, స్థానికులు



2

వైసీపీని వీడిన

## ఎమ్మెల్సీ జయ మంగళ

త్వరలోనే వైసీపీ దుకాణం బంద్

కానున్నట్లు ప్రచారం!



2



## తెలంగాణలోనూ తిరుగుబాటు మొదలైంది

**కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు**

**మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు: బండి**

కరీంనగర్ నవంబర్ 23(నిఘా న్యూస్): తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలు కాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## ఏపీలో కొత్తవారికి... పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

అమరావతి నవంబర్ 23 (నిఘా న్యూస్): ఏపీ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కొత్త పెన్షన్ల జారీ పై ప్రకటన చేసింది. వచ్చే నెల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. ఆన్ లైన్ విధానంతో పాటుగా వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని నిర్ణయించింది. దాదాపు రెండు లక్షలకు పైగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు ఇప్పటికే పెండిరగ్ లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాదు, గత ప్రభుత్వంలో పలువురు అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసినట్లు గుర్తించారు. సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీ సమయంలో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో కొత్తగా పెన్షన్ల మంజూరు విషయంలో పక్కాగా వ్యవహరించాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని సూచించారు. జన్మభూమి -2 జనవరిలో ప్రారంభించాలని ఇప్పటికే నిర్ణయించిన ప్రభుత్వం ఆ సమయంలోనే కొత్త పెన్షన్లను విడుదల చేయాలనే ఆలోచనలో ఉంది. వృద్ధాప్య, వితంతు పింఛన్ తో పాటుగా అన్ని రకాల పెన్షన్లలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు దారులు తమ అప్లికేషన్లతో పాటు. ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలు తప్పని సరిగా జత చేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాతో అనుసంధానం అయి ఉన్న వ్యక్తిగత ఫోన్ నెంబర్ ను ఇవ్వాలి. వితంతు పెన్షన్ల కు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో పాటుగా భర్త డెత్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. వీటిని స్థానిక సచివాలయ సిబ్బంది పరిశీలించి వారి అర్హతను ఖరారు చేస్తారు. వీరికి జనవరి నుంచి కొత్త పెన్షన్లు పంపిణీ చేసేలా నిర్ణయించింది.

## ఏ ఎన్నిక జరిగినా... బీజేపీదే విజయం

మొదటి పేజీ తరువాయి...

30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.



## వైసీపీని వీడిన ఎమ్మెల్సీ జయ మంగళ

**త్వరలోనే వైసీపీ దుకాణం బంద్ కానున్నట్లు ప్రచారం!**

అమరావతి నవంబర్ 23 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. ఏపీలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వస్తున్న పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు వైసీపీకి రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరికొంతమంది కూడా రాజీనామాల బాట పట్టనున్నట్లు సమాచారం. తాజాగా జయ మంగళ వెంకటరమణ శనివారం రాజీనామా చేశారు. గత కొంత కాలంగా వైసీపీపై, పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వైఖరీని బాహాటంగానే నేతలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. మండలి ఛైర్మన్‌కు జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖ పంపించారు. అయితే భవిష్యత్తు ప్రణాళికపై తన అనుచరులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి పారీల్లోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఆయన నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఇలా ఎందరో నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

# దేశంలో పరాన్నజీవిగా కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

తిరిగి తీసుకు రాలేదని ప్రధాని మోడీ ప్రకటించారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటు పడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర అని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. కాగా మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు జార్ఖండ్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది.




ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. జార్ఖండ్ లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉప ముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడిరది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా,53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## జనగాం ములుగు జిల్లాలలో... వంద శాతం సర్వే పూర్తి

మొదటి పేజీ తరువాయి...

1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది. మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొస్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగులాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్‌ఎంసీ) పరిధిలో కూడా సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జిహెచ్‌ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటివరకు 16,37,563 నివాసాలు సర్వే పూర్తిచేశారు. ఇప్పటివరకు 65.4 శాతం పూర్తియినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో మొదటి నుంచి ఎన్నో అనుమానాలు విమర్శలు ఉన్నా ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయితే కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని దీనివల్ల ప్రజల సమాచారంపై భద్రత ఎక్కడుందని ప్రచారం సాగింది. మరికొన్ని చోట్ల సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన పత్రాలు రోడ్డుమీద పడేసిన సంఘటనలు. మరోచోట ఎన్యుమరేటర్లు ఫిల్ చేసిన అప్లికేషన్స్ రోడ్డు మీద పడిసిన ఘటనలు, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం అనుకున్నట్టు ఈనెలాఖరు లోపు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది.



## కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదు

మొదటి పేజీ తరువాయి...

అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. భూ సేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డితో పాటు ఇతర నాయకులు సీఎంని కలిసిన వారిలో ఉన్నారు. బహిరంగ సభ కాదు.. రైతు అవగాహన సదస్సు ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నవంబర్ 30 మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతుల కార్యక్రమాన్ని బహిరంగ సభలా కాకుండా వారికి అవగాహన కల్పించే రైతు సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆధునిక సాగు పద్ధతులు, మెళకువలపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. "సుప్రీంకోర్టుకు వెళ్తాం: కేటీఆర్" వ్యవసాయ శాఖ, ఈ నెల 30 వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సు వంటి అంశాలపై ముఖ్యమంత్రి.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడే విధంగా ఇటీవలి కాలంలో వివిధ కంపెనీల వినూత్న ఉత్పాదనలన్నీ స్టాళ్లలో ఉంచేలా ఏర్పాట్లు చేయాలన్నారు సీఎం రేవంత్. ఆధునిక పరికరాల వినియోగం, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్ల వాడకం వంటి సాంకేతిక పరికరాలన్నింటినీ సదస్సు నిర్వహించే చోట ప్రయోగాత్మకంగా ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలి. ఈ సదస్సులో రాష్ట్రంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలి. రైతుల్లో అవగాహన పెంచడానికి వీలుగా సదస్సును ఒకరోజు కాకుండా 28 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేలా స్టాళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలి అని సీఎం ఆదేశించారు. తద్వారా రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు ఉపయోగ పడాలి. రుణమాఫీ అంశం చర్చకు వచ్చినప్పుడు, రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు అధికారులు సీఎంగారికి వివరించారు. కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో నమోదైన పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ వంటి కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా సీఎంకి నివేదికను అందించారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య





**ములుగు జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం**

**మృతుల్లో పంచాయతీ కార్యదర్శి, అతడి సోదరుడు**

**ఆందోళనకు దిగిన గిరిజన సంఘాలు, స్థానికులు**

వాజేడు, నవంబర్ 23 (నిఘా న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పెనుగోలు కాలనీ (బాలలక్ష్మీపురం) గ్రామంలో గురువారం రాత్రి ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు ఇద్దరిని హతమార్చారు. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లరంగు దుస్తులు ధరించిన ముగ్గురు వ్యక్తులు పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేశ్ ఇంటికి వచ్చారు. నిద్రలో ఉన్న రమేశ్‌ను లేపి గొడ్డళ్లతో దాడి చేశారు. భార్య ప్రాధేయపడినా వినకుండా నరకడంతో కొన ఊపిరితో ఉన్న రమేశ్‌ను బంధువుల సహాయంతో 108 వాహనంలో ఏటూరునాగారం వైద్యశాలకు తరలించగా మృతి చెందాడు. తరువాత సదరు ముగ్గురు వ్యక్తులు ఉయిక అర్జున్ ఇంటికి వెళ్లారు. బయటకు తీసుకువెళ్లి మాట్లాడి పంపిస్తామని అతని భార్యకు చెప్పారు. అతడు బయటకు రాగానే గొడ్డళ్లతో నరికి హతమార్చారు. వరుసకు అన్నదమ్ములైన రమేశ్, అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చడంతో పెనుగోలు కాలనీ గ్రామస్థులతోపాటు మండల వాసులు ఉలిక్కిపడ్డారు. తమ కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తున్నారని, ఈ విషయమై పలుమార్లు హెచ్చరించినా తీరు మార్చుకోకపోవడంతో హతమార్చినట్టు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట ఘటనా స్థలంలో లేఖలు వదిలివెళ్లారు. రమేశ్, అర్జున్ హత్యలను ఖండిస్తూ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కార్యదర్శులు, ఎంపీవోలు, స్థానిక అధికారులు గిరిజన సంఘాల నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

## కాంగ్రెస్ చేతగాని తనంతోనే... బీజేపీ మనుగడ

**ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు**

**మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు: కేటీఆర్**

హైదరాబాద్ నవంబర్ 23(నిఘా న్యూస్): దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు,భాజపా తక్కువ కాదని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రియాంక చిత్రపటానికి పాలాభిషేకం

హైదరాబాద్ నవంబర్ 23 (నిఘా న్యూస్): వయనాడ్ (కేరళ) ఉపఎన్నికలో ప్రియాంకా గాంధీ భారీ మెజారిటీతో గెలవడంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఇతర నాయకులు గాంధీభవన్లో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రియాంక యావత్ భారత దేశంలో తిరిగితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వీహెచ్ తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ డబ్బుల ప్రభావంతో గెలిచిందని, అది అంబానీ-అదానీల గెలుపని ఆరోపించారు.

## మెజార్టీ వర్గానికే సీఎం దక్కాలని లేదు

మొదటి పేజీ తరువాయి...

ఆయన వర్గం సంబరాల్లో మునిగిపోయింది. షిండే లేకపోతే బీజేపీకి గెలుపు లేదని శివసేనలోని షిండే వర్గం గట్టిగా వాదిస్తోంది. మహాయతి ఏర్పాటులో షిండేదే కీ రోల్ అని తేల్చి చెబుతున్న పరిస్థితి. సీఎం పదవిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలపై మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కూటమిలోని అన్ని పార్టీలు తమ పార్టీ నేతే సీఎం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. కూటమిలోని శివసేన (షిండే) అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ మాట్లాడుతూ ఏక్‌నాథ్‌షిండే సీఎం అనే నినాదంతోనే ఎన్నికలను ఎదుర్కొన్నట్టు చెప్పారు. షిండేను చూసే మహారాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి ఓట్లేశారని అన్నారు. మహారాష్ట్రకు మళ్లీ షిండే సీఎం అవుతారని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని బీజేపీ నేత ప్రవీణ్ దారేకర్ అన్నారు.బీజేపీ నుంచి ఎవరైనా సీఎం పదవి చేపట్టాల్సి వస్తే అది దేవేంద్ర ఫడ్నవీసేనని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్సీపీ చీఫ్ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేత అమోల్ మిట్కారీ సీఎం రేసులోకి తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కింగ్ మేకర్ అవుతుందని చెప్పారు. కాగా, పుణెలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నెక్స్ట్ మహారాష్ట్ర సీఎం అంటూ పోస్టర్లు కూడా వెలిశాయి. ఈ పోస్టర్లను ఎన్సీపీ నేత సంతోష్ నంగారే ఏర్పాటు చేయగా నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి.

## కాంగ్రెస్‌లో ఇక ప్రియాంక శకం!

మొదటి పేజీ తరువాయి...

విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. జార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ మూడు లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### శేరిలింగంపల్లి బిజేపీ అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** లింగంపల్లిలోని తార నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెపట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వాములకు వారి కృపా కటాక్షాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు విజయ్, శ్రీను అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రేషన్ డీలర్ల విరాళం



**గోకవరం, నవంబర్ 23 (నిఘ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధికి తూర్పుగోదావరి జిల్లా రేషన్ డీలర్సు సంక్షేమ సంఘం ధ్వార నవంబర్ నెల కమిషన్ నుంచి 15 శాతం ఇచ్చినట్లుగా జిల్లా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ నెలలో ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షాలకి, బుడమేరు వరద సమయంలో నష్టం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి తమ వంతు బాధ్యతగా పాలుపంచుకోవాలని నిర్ణయం మీద తమకు వస్తున్న కమిషన్ నుంచి కొంతమేర ఇవ్వాలని రాష్ట్ర సంఘాల తీర్మానం ద్వారా నిర్ణయించామని తెలిపారు. ఈ మేరకు కొద్ది రోజులక్రితం అన్ని రాష్ట్ర సంఘాలు కలిపి, కమిషనర్ కార్యాలయంలో తమ విల్లింగ్ లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన నవంబర్ నెల డీలర్ల కమిషన్ 84 లక్షల 81 వేల 153రూపాయల నుంచి 15 శాతం అనగా 12లక్షల 72 వేల 172 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్, ద్వారా జమ చేయడం జరిగిందని తెలిపారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్య స్రవంతి కూచిపూడి నృత్య కళాక్షేత్రం గురువులు తాడూరి స్రవంతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహాగణపతిమ్ బ్రహ్మాంజలి, శివాష్టకం, గోవర్ధన గిరిధారి, కులుకగ నడవరో, కాలభైరవాష్టకం,నీలమేఘ శరీర, శివుడు తాండవమాడే,నారాయణతే నమో నమో, శ్రీ విఘ్న రాజాం భజే, తారని, రుక్మిణి, జనుత శబ్దం, స్వాగతం కృష్ణ, రామాయణ శబ్దం, శంకర శ్రీగిరి మొదలైన అంశాలను సాయిచరణ్, చందన, సుదీప్తి, అనిష్క, వైభవి, అక్షర శ్రీ, సాధ్య, వృందా, అనన్య, సహస్ర, నైనికా అనఘా తదితరులు ప్రదర్శించారు.

## ఉప్పల్లో జోనల్ కమిషనర్ పర్యటన



**ఉప్పల్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని కాలనీలలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. శనివారం ఉదయాన్నే డివిజన్ పరిధిలోని కాలనీలు దేవేందర్ నగర్, ఇందిరా నగర్, శేషసాయి నగర్, పద్మావతి కాలనీలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు పలు రకాల సమస్యలను జడ్సీ, కార్పొరేటర్ రజితా రెడ్డి దృష్టికి తెచ్చారు. సమస్యలను త్వరలోనే పరిష్కారం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా జడ్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ. హరి లాల్ ఏఈ మోనికా పద్మావతి కాలనీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి శేష సాయి నగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, బీమా నాయక్ నర్సయ్య బాకారం లక్ష్మణ్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, విప్లవ్ రెడ్డి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి బి విజయ్ రాములు జి లక్ష్మా రెడ్డి వి.మల్లేష్ బాలరామ్ నాయుడు భాస్కర్ రెడ్డి ఆనంద్ నగర్ కాలనీ అధ్యక్షులు మధు బాల భాస్కర్ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నర్సింహా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ లో తాగు నీటి కష్టాలు

### పరిష్కరించాలని జనంతో కలిసి జలమండలి ఎండీ ని కోరిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధి హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్,అయ్యన్ నగర్, జేఎల్ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ లో మంచినీటి సమస్యలు పెరుగుతున్నాయి. సమస్య పరిష్కారం కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా.. ఆయన వెంటనే వారితో కలిసి వాటర్ వర్క్స్ కార్యాలయానికి వెళ్లారు. జనరల్ మేనేజర్ వినోద్ ను కలిసి సమస్యను వివరించి వినతి పత్రం ఇచ్చారు. గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు ఏడు రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు మారెడ్ పల్లి రిజర్వాయర్ మహింద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో తీవ్రంగా మారుతుందని, గతంలో ఈ సమస్యపై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని కూడా కలవడం జరిగిందని, నిధుల కొరత తో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నామని ఎండి చెప్పినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని జీఎం ను ఎమ్మెల్యే కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎండి వారం రోజుల లోపు సాంకేతిక పరమైన లోటుపాట్లను సరిద్దిది సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునిత యాదవ్, వాటర్ వర్క్స్ విద్యా సాగర్, బిఆర్ఎస్ నాయకులు, నాయకులు భారీగా మహిళలు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది



**పెబ్బేరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** బాధితుడి వద్ద ఉన్న నగదును కంపెనీ సభ్యులకు అందజేసిన 108 సిబ్బందిని నిజాయితీని పలువురు అభినందించారు. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా మదనపల్లి నుంచి డిసిఎం డ్రైవర్ ఇంతీయాజ్ శుక్రవారం టమాట లోడు హైదరాబాద్ కు తీసుకువెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో పెబ్బేరు 44వ జాతీయ రహదారి బాలాజీ డాబా దగ్గర ముందుగా వెళుతున్న టిప్పర్ ను డిసిఎం డీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి 10:30నిమిషాలకు చోటు చేసుకుంది. ఈ ఘటనలో డిసిఎం ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ స్టిరింగ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్ లు దాదాపుగా 20 నిమిషాల పాటు తీవ్రంగా శ్రమించి డ్రైవర్ ను ప్రమాదం నుండి బయటకు తీశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ తో ఉన్న రూ.3లక్షల కంపెనీకి చెందిన నారాయణ స్వామికి అందజేశారు. 108 సిబ్బంది మానవత్వంతో డిసిఎం డ్రైవర్ ను ప్రాణాపాయం నుంచి కాపాడడంతో పాటు నగదును అందజేసి తమ నిజాయితీ నిరూపించారు. దింతో పలువురు 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్ ను అభినందించి ప్రశంసించారు.

# ఫుట్ ఫాత్ లపై యధేచ్చగా వ్యాపారాలు

### ప్రతి నెలా మామూళ్ళు పుచ్చుకుంటున్నట్లు స్థానికుల అనుమానాలు






**చిలుకానగర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఫుట్ పాత్ లను యదేచ్ఛగా ఆక్రమించుకొని వ్యాపారులు చేస్తుండంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నామని పదేపదే పేర్కొన్న అధికారులు కొన్నిచోట్ల నామ్కే వాస్తేగా ఆక్రమణలు తొలగించి చేతులు దులుపుకున్నారు. ఉప్పల్ నుండి చిల్కానగర్ కి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా వ్యాపారులు యదేచ్ఛగా ఫుట్ పాత్ లపై యదేచ్ఛగా పెర్మనెంట్ నిర్మాణాలు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కనీసం పాదాచారులు వాహనదారులు వెళ్లేందుకు ప్రతిరోజు సాయంత్రం ఉదయం నానా తంటాలు పడాల్సి వస్తుంది. ఫుట్పాత్లను పూర్తిగా ఆక్రమించుకొని వ్యాపారులు చేస్తుండడంతో వాహనదారులు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయవలసి వస్తుంది. దీంతో ఆ రహదారి పూర్తిగా ఇరుగుగా మారి ఆ రోడ్డున వచ్చిపోయే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. గణేష్ నగర్ గాంధీ విగ్రహం నుండి చిల్కానగర్ చౌరస్తా వరకు యధేచ్ఛగా ఫుట్ పాత్ లు ఆక్రమణ గురయ్యాయి. కుషాయిగూడ నుండి ఉప్పల్ కు నడిచే 117 బస్సు లు ఈ రహదారి నుండే వెళ్తుంటాయి. ఒక్కోసారి ఆ బస్సులు ఇరువైపుల నుండి ఒకేసారి వచ్చినప్పుడు పూర్తిగా ఆ రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవుతుంది. బస్సు వెళుతున్నప్పుడు కనీసం వాహనం వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ముఖ్యంగా శ్రీనివాస హైట్స్ ముందు ఇరువైపులా ఫుట్ ఫాత్ లు పూర్తిగా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ రహదారి నుండి చిలుకా నగర్, హేమ నగర్, నాచారం, మల్లాపూర్, బోడుప్పల్ వాసులు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. నాచారం మల్లాపూర్ పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులు కూడా ఈ రోడ్డునే వినియోగిస్తుంటారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఫుట్ పాత్ ను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# ఆశావర్కర్లకు శ్రమకు తగిన గుర్తింపు లేదు

### తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే గణేష్



**సికింద్రాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి రిసోర్స్ పర్సన్స్, ఆశావర్కర్స్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గణేష్ ముఖ్య అతిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా పజరుపుతున్న కులగణన సర్వే జరుగుతున్న విధానం గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సభలో ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే పంచుకున్నారు. తమకున్న కొన్ని సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా తమ కష్టానికి తగిన గుర్తింపు రావడం లేదని వారు వాపోయారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు. అలాగే సమాజంలో ఆశావర్కర్లకు, రిసోర్స్ పర్సన్స్ కు తగిన గౌరవం దక్కేలా చూస్తానని అన్నారు. కులగణన సర్వేలో ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ అందిస్తున్న సహకారానికి, ఇతర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వారు చేస్తున్న కృషిని, ప్రజలకు వారు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

# జనాభా లెక్కల ప్రకారం బీసీలకు న్యాయం చేయాలి




### కొడంగల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్

**మద్దూర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** జనాభా లెక్కల ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని కొడంగల్ తాలూకా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్ అన్నారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు బీసీ సమస్యలపై ఆయన వినతి పత్రం ఇచ్చారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కులవృత్తుల వారికి బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని అన్నారు. ఈ డబ్ల్యూ యస్ రిజర్వేషన్లు తొలగించాలని, రాష్ట్ర బీసీ కమిషన్ కు సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ గా రాజ్యాంగ హోదా కల్పించాలని, చట్టసభల్లో బి సి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని యస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు అట్రాసిటీ యాక్ట్ అమలు చేయాలని ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిరుపేదలకు ఇండ్లు భూమి లేని వారికి భూమి కల్పించాలని బీసీ కమిషన్ ను వినతి పత్రంలో కోరారు.

## వరి కొయ్యలు కాల్చవద్దు

### వ్యవసాయ అధికారి అనూష




**ముస్తాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మండల వ్యవసాయ అధికారి అనూష వరి కొయ్యలను కాల్చడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి కోతల తర్వాత వరికొయ్యలను కాల్చవద్దని సూచించారు. అలా కాల్చడం వల్ల భూమికి ఉపయోగపడే క్రిమి కీటకాలు అంతరిస్తాయని అలాగే భూసారం కూడా తగ్గిపోతుందని పేర్కొన్నారు. వరి కొయ్యలను పొలంలోనే దున్నడం ద్వారా ఎరువుగా మారి పంటలకు ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు రేవతి, వెంకటేష్, నరేష్ సౌమ్య, కీర్తన అఖిల తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లను తొలగించాలి

### స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని క్రాంతి కాలనీ వాసుల విజ్ఞప్తి



**మేడిపల్లి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి క్రాంతి కాలనీ రహదారిపై వేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని వికలాంగులు నివసిస్తున్న క్రాంతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ గత 15 రోజుల క్రిందట క్రాంతి కాలనీకి వెళ్ళే మార్గ మధ్యలో స్పీడ్ బ్రేకర్ లు వేయటం జరిగింది. వేసింది అధికారులా, ప్రైవేట్ వ్యక్తులా ఎవరు అనేది తెలియడం లేదన్నారు. ఒక బిల్డింగ్ ముందు సమీప దూరంలోనే రెండు స్పీడ్ బ్రేకర్లు వేయడం వల్ల చాలా ఇబ్బంది కలుగుతున్నదని వికలాంగులు ఆవేదన తెలుపుతున్నారు. ఈ స్పీడ్ బ్రేకర్ల వల్ల వికలాంగులు, మహిళా వాహనదారులు క్రింద పడిపోవడం జరుగుతున్నది. వెంటనే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని కోరారు. లేనిచో తొలగించేంతవరకు మా పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తుల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్, మిరుపటి జైపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్, వెంకటేష్ యాదవ్, రమణ, జమ్ముల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి లయన్స్ క్లబ్ చేయూత

### 20 వేల రూపాయల ఆర్థిక సహాయం




**శేరిలింగంపల్లి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** విద్యలో రాణిస్తున్న 7వ తరగతి చదువుతున్న సాయికృష్ణ కి లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ఆర్థిక సహాయం అందచేసింది. ఫీజ్ కట్టలేక స్కూల్ వెళ్ళలేకపోయిన బాలుడి విషయం స్థానికంగా లయన్స్ క్లబ్ దృష్టికి రావడం తో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ బృందం సాయి కృష్ణ కు రూ.20 వేల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బసి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ ప్రవీణ్ రెడ్డి, బర్ల మల్లేష్ యాదవ్ గుర్రం భాస్కర్, రవీందర్, విష్ణు, భగవాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక బహుమతులు



**సిద్దిపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆయా పాఠశాలల్లో చేపట్టిన శ్రేష్టమైన పరీక్షలో కొండపాక ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర విద్యార్థుల ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస, జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు దేవయ్య, మండల నాయకులు రామస్వామి యాదగిరి పాల్గొన్నారు వివిధ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ కొండపాక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూటర్ ను ఢీకొన్న బస్సు

### యువతికి గాయాలు: ఆసుపత్రిలో చేర్చిన డ్రైవర్



**మలక్ పేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మలక్ పేట్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎంజీబీఎస్ నుంచి మాల్, దేవరకొండ కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఓ యాక్టివాను ఢీకొంది. ఈ ఘటనలో వాహనం నడుపుతున్న యువతకి గాయాలు అయ్యాయి. అప్రమత్తమైన బస్ డ్రైవర్ ఆమెను ఆటోలో దగ్గర్లోని యశోద హాస్పిటల్ తీసుకెళ్లాడు. చికిత్స కొనసాగుతోంది. అయితే ప్రమాదం జరగడంతో బస్సులోని ప్రయాణికులు కిందికి దిగి కొద్దిసేపు ఇబ్బంది పడ్డారు. కండక్టర్ వారిని వేరే బస్సు ఎక్కించి పంపించారు.

# ఆదర్శ కాలేజీలో ఉచిత వైద్య శిబిరం




**గోకవరం, నవంబర్ 23 (నిఘ న్యూస్):** 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో చివరి రోజు ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, రాజమండ్రి డెల్టా హాస్పిటల్ వారు సంయుక్తంగా కొత్తపల్లి మమత మెడికల్ షాప్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కనకరాజు సెక్రటరీ నాగమణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ఉద్దేశించి విద్యార్థులతో జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని జాతీయ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆరోగ్యం గురించి ఆలోచించు ఫార్మసి గురించి ఆలోచించు అనే నినాదంతో 63వ జాతీయ వారోత్సవాలు జరుగుతున్నాయని రోగికి ప్రాణం కాపాడడంలో డాక్టర్ పాత్ర ఎంతో, ఫార్మసిస్ట్ పాత్ర కూడా సమానంగా ఉంటుందని ఫార్మసిస్ట్ ఆవశ్యకత ప్రపంచానికి తెలియచేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాల్లో చాలా చురుగ్గా పాల్గొన్నారు ఫార్మసిస్టులు సకాలంలో మందులు ఎలా వాడాలో సూచించడంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెల్టా హాస్పటల్ నుంచి వచ్చిన డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ ఫార్మసీ అన్నది అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉండే రంగమని మాతో సహకరిస్తున్న ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు అని తెలిపారు. ప్రిన్సిపల్ డా. త్రినాధ రావు మాట్లాడుతూ డెల్టా హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఈసీజీ మధుమేహం బిఎంఐ రక్తపోటు వంటి పరీక్షలను 102 మంది కొత్తపల్లి పరిసర గ్రామాల నుంచి వచ్చిన రోగులకు పరీక్షించి మమతా మెడికల్స్ యజమాని ప్రేమ్ కుమార్ ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి పంపించిన డెల్టా హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్ రాజీవ్ బృందానికి, ఉచితంగా మందులు ఇచ్చిన మమతా మెడికల్స్ యాజమాన్యానికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఫార్మసీ, ఫార్మా డి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉచిత వైద్య శిబిరానికి సేవలు అందించారని వైస్ ప్రిన్సిపల్ సుజిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్ భార్గవి అలేఖ్య తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## చల్లా రాజగోపాల్ అన్నదానానికి విశేష స్పందన



**ప్రొద్దుటూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** టిడిపి బీసీ నాయకులు, శ్రీకృష్ణాలయ దేవస్థాన కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శనివారం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాతబస్టాండ్ వద్ద దాదాపు వేయి మంది ప్రజలకు అన్న ప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ ఇంటి భోజనంలా, అందరికి నచ్చేలా, లేదనకుండా అన్నదానం నిర్వహించడం చల్లా రాజగోపాల్ యాదవ్ సేవా నిరతికి నిదర్శనమన్నారు. ఆయనకు, ఆయన కుటుంబానికి భగవంతుని అనుగ్రహం వుండాలని మరింత మందికి సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, టైలర్ దస్తగిరి, ఏసునాథరెడ్డి, భాష పాల్గొన్నారు.

## ఓవరాల్ ఛాంపియన్ గా దమ్మపేట గురుకులం



**దమ్మపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మరిపెడ గురుకులంలో జరగగా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలోని గిరిజన సాంఘిక ఉక్షేమ గురుకులం ఓవరాల్ ఛాంపియన్గా నిలిచింది. మొత్తం 50 క్రీడల్లో 31 పతకాలు సాధించిన ఓవరాల్ ఛాంపియన్ గా నిలిపిన పాఠశాల విద్యార్థులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ ఉపేందర్ కొనియాడారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చినా పీ.డీ గోపాల్, పిఈటి సమ్మయ్యను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## పాఠశాలలో దుర్గంధం విద్యార్థుల అనారోగ్యం



**నారాయణపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని చిన్నపోర్ల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు త్రాగే నీటు కులాయిల సమీపంలో నీళ్లు ఆగి ఈగలు దోమలు దుర్గంధం వ్యాపిస్తుందని వారు ఆరోపించారు. విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లనే నీళ్లు నిలిచి ఉంటున్నాయని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తపరిచారు. ఈ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## ముస్తాబాద్ లో బిజెపి సంబరాలు



**ముస్తాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్, నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేశంలోని ప్రజలు బావుండాలన్న దేశం బాగుండాలన్నది ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమని ఇది గమనించి ప్రజలు బిజెపిని గెలిపించారని అంజా గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కన్వీనర్ మళ్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు బాధ నరేష్ సొల్ల క్రాంతి,కార్తీక్ రెడ్డి,కోల కృష్ణ, వరి వెంకటేష్,మహేష్, శంకర్, వెంకన్న శక్తికేంద్ర ఇంఛార్జీలు.బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరచు కోవాలి

### విద్యార్థుల జీవిత నైపుణ్యాన్ని పెంచే పుస్తకాలను పంచిన అనంతుల నరేందర్



**సిద్దిపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన రాతలు, మాటలతో సమాచారం అందించు సంజ్ఞల ద్వారా భావాలు తెలిపే నైపుణ్యం గల జీవితాన్ని చూపే పుస్తకాన్ని 2023లో లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ ద్వారా కోణం శ్రీకాంత్ వెలుగులోకి తెచ్చిన ఆ పుస్తకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో చదువుచున్న ప్రతి విద్యార్థికి అందించే విదంగా పుస్తకాలను రూపొందించిన శ్రీకాంత్ కు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీకాంత్ రచించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రత్యేకమైన రాతలు, మాటలతో సమాచారం అందించు పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం మిషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్స్ పంజ రమేష్ పెద్ద అంకుల్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్



**ప్రొద్దుటూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పట్టణంలో తిరుణాల, జ్యోతి మహోత్సవం సందర్భంగా శానిటేషన్, వీధి దీపాల సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కార్మికులను ఆదేశించారు. శనివారం కమిషనర్ పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక జిన్నా రోడ్డు మోటు వద్ద కాలువలో పేరుకు పోయిన చెత్తను పారిశుద్ధ కార్మికులతో తొలగించారు. అదేవిధంగా నేడు జరగబోయే జ్యోతుల పండుగ సందర్భంగా స్థానిక సూపర్ బజార్ రోడ్డుని చౌడమ్మ టెంపుల్ దొరసానిపల్లి రోడ్డులోని భావనాఋషి టెంపుల్, రామేశ్వరంలోని మోరీల వద్ద ఉన్న చౌడమ్మ టెంపుల్ పరిశీలించి అక్కడ శానిటేషన్, వీధి దీపాలు సమస్యలు లేకుండా చూడాలని సంబంధించిన శానిటేషన్ విభాగం వారికి, ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు. స్థానిక అర్చన హాల్ పక్కనున్న ప్రధాన కాలువలలో పూడికతీత పనులను పర్యవేక్షించారు. అలాగే అక్కడి స్థానిక ప్రజలు కాలువ యందు ఆక్రమ గుర్రైన కాలువలో ఆక్రమణలను తొలగించాలని కోరారు. అందుకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం వారికి పరిశీలించి ఆక్రమణలు తొలగించవలసిదిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు వి సుబ్బరాయుడు, ఎస్ నూర్ భాషా పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభించిన వైస్ చైర్మన్ చింతా గోపాల్



**సదాశివపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ మాట్లాడుతూ హైమక్స్ లైట్లు రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషి వల్ల ఈ హైమాక్స్ లైట్లు పట్టణం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గాంధీ చౌక్, శ్రీకృష్ణ నగర్ కాలనీ (ఆరవ వార్డు), కబరస్థాన్ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృషి కి పట్టణ ప్రజల తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, ప్రకాష్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మోబిన్, నాగుల విజయకుమార్, ఖాజా, బరాడి శివ, మంబిగారి ఆంజనేయులు, నాగరాజ్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

### ఇఫ్టూ(శ్రామిక స్పందన) జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ పిలుపు




**జవహర్ నగర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నవంబర్1 నుండి 30 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా శనివారం మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఐఎఫ్టిడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పెర్క సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ, ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరై ప్రసంగించారు. జవహర్ నగర్ ప్రాంతంలో అమరులు చూపిన దారిలో స్థానిక ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని బడిగే వెంకటేష్ పిలుపునిచ్చారు. మనిషిని మనిషి ప్రేమించే సమాజం కోసం, దోపిడీ, పీడన అణిచివేత, వివక్షత లేని సమసమాజ స్థాపనకోసం ఉద్యమించాలని కోరారు. అనంతరం సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, అమరవీరులకు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఆదివాసి ప్రజలపై బస్తర్ ప్రాంతంలో జరుపుతున్న మానవ హననాన్ని వెంటనే ఆపి, కేంద్ర, రాష్ట్ర మిలటరీ, పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలు చేశారు. యమునా, సరిత, రమేష్, కుమ్మరి మైసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోఠి బంజారాహిల్స్ మార్గంలో.. మరిన్ని బస్సులను నడపాలి

### ఆర్టీసీ అధికారులకు మహిళా ప్రయాణికుల విజ్ఞప్తి




**హైదరాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** కోఠి నుండి బంజారాహిల్స్ మీదుగా పటాన్ చెరుకు వెళ్లే ఆర్టీసీ బస్సుల సంఖ్యను రద్దీ కనుగుణంగా పెంచాలని డిమాండ్ సర్వత్ర వ్యక్తమవుతుంది. ఈ మార్గంలో 127,222 నెంబరు బస్సులు రాకపోకలు సాగిస్తాయి. అయితే రద్దీ వేళల్లో ఈ మార్గంలో తగినన్ని బస్సులను నడపక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళల్లో కోఠి నుండి బంజారాహిల్స్ తగినన్ని బస్సులను నడుపుతున్న ఆర్టీసీ, సాయంత్రం రద్దీ వేళల్లో డిమాండ్ కనుగుణంగా బస్సులను నడపడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీంతో బస్సులన్నీ ఆ సమయంలో కిక్కిరిసిపోయి ఉంటూ తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. బంజారా హిల్స్ లోని అన్నపూర్ణ స్టూడియో పరిసరాల్లోని ప్రైవేట్ కంపెనీలలో పలువురు యువతులు పనిచేస్తున్నారని, ఇంటికి వచ్చే సమయంలో బస్సులన్నీ రద్దీగా ఉండటం వల్ల గంటల తరబడి బస్టాప్ లో వేచి ఉండాల్సి వస్తుందని వారు అంటున్నారు. అలాగే వచ్చిన బస్సులలో కాలు పెట్టేందుకు కూడా సందు లేకుండా ఉంటున్నాయని, దీంతో వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు. దీనికి తోడు రద్దీ సమయంలో కొంతమంది కండక్టర్లు మహిళా ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దీంతో ఈ బస్సుల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఎండి, ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మహిళ ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



**అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన 104 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, 78 మందికి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పద్మ,విజయ్ కుమార్ గౌడ్, తహసిల్దార్ వీర బాయి తదితరులు పాల్గొన్నారు.**

*-అంబర్ పేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):*

## సకాలంలో మున్సిపల్ పన్నులు చెల్లించాలి



**మేడ్చల్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు సిబ్బందికి, ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు, నూతన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించడం, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ద్వారా మున్సిపల్ రెవెన్యూ పెంచాలని సూచించారు. ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభ దశలోనే పన్ను చెల్లిస్తే పన్ను చెల్లింపులో రిబెట్ పొందవచ్చని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మున్సిపల్ ప్రజలంతా ఇంటి పన్ను సకాలంలో చెల్లించడం ద్వార పెనాల్టీ లకు గురి కాకుండా ఉండవచ్చని తెలిపారు. ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వ్యాపారస్తులందరు ట్రేడ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే జరిమానాలు విధించడంతో పాటు చట్ట పరమైన చర్యలకు ఉపక్రమిస్తామనీ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు ఆరోగ్యానికి కార్పొరేటర్ సాయం



**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఇటీవల పక్షవాతంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న సీనియర్ రిపోర్టర్ జాన్ కు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు 15000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. జాన్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు శ్రీనివాసరావు ఉన్నారు.

## విద్యార్థుల్లో క్రియేటివిటీ పెంచేలా ఆక్టివిటీ ఉండాలి

### రవీంద్ర హైస్కూల్ వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకరరెడ్డి



**ప్రొద్దుటూరు , నవంబర్ 23 (నిఘా న్యూస్):** విద్యార్థుల్లో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించేం దుకో వాలని రవీంద్ర హైస్కూల్ వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకరరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులతో ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా దృక్పదాన్ని పెంపొందించేందుకు, పారిశ్రామిక నైపుణ్యాలను అభివృద్ధి చేసేందకు ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. 4 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూపొందించిన ఇటుకలు, సిమెంట్, సెంటు, సబ్బులు, బిస్కెట్స్, చాక్లెట్స్, దూప్లాస్టిక్స్, అగరబత్తీలు, నెయిర్ పాలిష్, పేపర్ రీ సైక్లింగ్ తదితర 139 నమూనాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా ఈ నమూనాలను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పల్లేటి విష్ణుకుమార్రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఖాదర్ వలి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు-సుజాతల 15వ వివాహవార్షికోత్సవం సందర్భంగా గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

*-కుత్బుల్లాపూర్, 23 నవంబర్ (నిఘా న్యూస్)*

# ముస్లిం స్మశాన వాటికలో వసతుల ఏర్పాటు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకానగర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ మైనారిటీ కబ్రస్తాన్ లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మైనార్టీ కబరస్థాన్ లో బండ రాళ్ల తొలగింపు కు 18 లక్షల నిధులు కేటాయింపజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతను చిల్కానగర్ కబరస్థాన్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్ మైనార్టీ కబ్రస్తాన్ కమిటీ ప్రతినిధులు గ్రేవియార్డులో సమాధులు పెట్టే ప్రాంతంలో పెద్దపెద్ద బండారాళ్లు అడ్డుగా ఉన్నాయని కార్పొరేటర్ బన్నాల గీత ను బండరాళ్ల తొలగింపుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. వెంటనే కార్పొరేటర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



సహకారంతో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ద్వారా బండరాళు తొలగింపుకు సుమారు 18 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించి నందుకు వారికి మైనారిటీ కబ్రస్తాన్ కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజులను సత్కరించారు. అదేవిధంగా వచ్చే వారంలో కాంట్రాక్టర్ ద్వారా బండరాళ్లు తొలగింపు పనులను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర నాయకులు బదిరుద్దీన్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, నర్సింగ్ రావు, కోకొండ జగన్,శ్యామ్, తిరుమలేష్, రాజు, కబరస్థాన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు అబ్బు బాయ్, కమిటీ సభ్యులు మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.హనీఫ్, ఎండీ.షఫీ, ఎండీ.హనీఫ్ ఎండీ.అల్తాఫ్, ఎండీ.జలీల్, ఇబ్రహీం, పాషా మహమ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సిఎం సహాయ నిధి



**ప్రొద్దుటూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు 24 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఆరోగ్య శ్రీ క్రింద అమలు కాని వ్యాధుల చికిత్స కోసం అయ్యే ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద అందిస్తారని వివరించారు. కావున ప్రజలు ఆరోగ్య శ్రీ వర్తించని జబ్బు లకు అయ్యే వైద్య ఖర్చులను తమ దృష్టికి తీసికొని వస్తే ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆసం రఘు రామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కందిగూడలో యూజీడీ నిర్మాణ పనులు



**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్ డివిజన్ యాప్రాల్ చిన్న కందిగూడలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. చాలా కాలంగా కాలనీ వాసులకు ఇబ్బందిగా మారిన విషయాన్ని స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు పోగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి 20 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించారని డివిజన్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. డివిజన్ పరిధి ప్రజలు సమస్యలను తమ దృష్టికి తేవాలని మైనంపల్లి తోమాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్,కె.చెన్నారెడ్డి, గోకుల్, మహేష్, లింగం, ఎం.మహేందర్ కుమార్, కే.ప్రవీణ్ కుమార్, కే.రామ్ కుమార్, డి.అనిల్ కుమార్, ఎం.రాజేష్, జె.రాజశేఖర్, పి.వెంకటేష్, కె.సురేందర్, పి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి సహకారంతో ఆఫీసర్స్ కాలనీ పార్కు అభివృద్ధి

### కృతజ్ఞతలు తెలిపిన కాలనీ అసోసియేషన్ నాయకులు



**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధి సాయినాథ్ పురం ఆఫీసర్స్ కాలనీ పార్కు అభివృద్ధికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు చెప్పారు. నిర్మాణ పనులు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశానికి మైనంపల్లి ముఖ్య అతిధిగా హాజరైనారు. వారి సహకారంతో షెడ్ నిర్మాణం, పార్కు అభివృద్ధి చేసుకున్నామని ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ కృతజ్ఞతలు చెప్పారు. మౌలాలి డివిజన్ కాలనీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని మైనంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి,వేంకటేశ్వర రావు, వంశీ వంశీ మోహన్, శ్రీనివాస్, సలీం, ఫారుక్, లోకనాథం, సంపత్ గౌడ్, మిర్యాల రామచందర్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

**టీటీడి ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు నియమితులైన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.**



*-మల్కాజిగిరి నవంబర్23 (నిఘా న్యూస్):*

# 11 నెలల్లో.. 12 పథకాను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



- పదేళ్లలో దొరల పాలన ఉంటే ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తుంది
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**పెబ్బేరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** 11 నెలల కాలంలో 12 పథకాను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ 7 నాటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కానుందని, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు వార్షికోత్సవ సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ రోజున ర్యాలీలు, తదితర కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు జరుపుకోవాలని చెప్పారు. 11 నెలల్లో ప్రభుత్వం రైతులకు ఏమి చేసిందని ప్రశ్నించే ప్రతిపక్షాలు అధికారంలో 10 సంవత్సరాలున్న మీరు ఏం చేశారని అన్నారు. గడిచిన పదేళ్లలో దొరల పాలన ఉంటే ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తోందని అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ మొత్తం 155 మంది రైతుల ఖాతాల్లో రూ.500 చొప్పున రూ.48.7 లక్షలను ప్రభుత్వం వడ్లకు బోనస్ వేసి మాట నిలబెట్టుకుందని చెప్పారు. ప్రస్తుత సీజన్లో వడ్ల కొనుగోలు కోసం జిల్లాలో సన్నాలకు 206, దొడ్డు రకానికి 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. 11921 క్వింటాళ్ల సన్నాలు, 11164 క్వింటాళ్ల హంస వడ్లను కొనగా మొత్తం 1377 మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.18.35 కోట్లను జమ చేసిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు అర్హులైన రైతులెవరికీ రైతు బీమా ఇవ్వలేదని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, జిల్లాలో ఇప్పటు వరకు 354 మందికి రైతు బీమా వచ్చిందని ఆయన సమాధానం ఇచ్చారు. రైతు బంధు విషయంలోనూ ప్రభుత్వం ఆచీ తూచీ అడుగులు వేస్తుందన్నారు. ఇక గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, ప్రజా శ్రేయస్సు కోసం సమగ్ర కుటుంబ సర్వే అనంతరం రేషన్, ఆరోగ్యశ్రీ, తదిర పథకాలన్నీ వర్తించేలా డిజిటల్ కార్డు ఇవ్వనుందని చెప్పారు. సర్వే అనంతరం అందరికీ ఆ కార్డులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు సహదేవుడు, మణ్యం, కృపాకర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, రణధీర్ రెడ్డి, చంద్రశేఖర్, అనిల్, అంజి, విజయవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో ప్రజాపాలన కళా యాత్ర



### ఏడాది పాలనలో విజయ పరంపర

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి

**ముస్తాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19 నవంబర్ నుండి 07 డిసెంబర్ 2024 వరకు 19 రోజుల పాటు చేపట్టిన కళా యాత్ర శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం, పోతుగల్, ఆవునూర్ గ్రామాలలో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికె దక్కుతుందని కళాకారులు తమ ప్రదర్శనలో పేర్కొన్నారు. గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది, మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీతో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభం చేయడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర ద్వారా పల్లె ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ళ పరుశరాములు, పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ను దోషిగా నిలబెడుతాం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి

**బాలాపూర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజలకు మోసపూరిత గ్యారంటీలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన బడంగ్ పేట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిసెంబర్ 1నుండి 5వరకు రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర మొత్తం 119 నియోజకవర్గాలలో యుద్ధం ప్రకటిస్తున్నమని ఆయన తెలిపారు. ఈ యుద్ధంలో బైక్ ర్యాలీలు, బహిరంగసభలు, ప్రజలకిచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారని ప్రజల అభిప్రాయం సేకరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలలో దోషిగా నిలబెడుతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి, విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రైతు రుణ మాఫీ, నూతన రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, ధాన్యానికి మద్దతు ధర, పేదల పెళ్లికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం, తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ మెరుగైన సేవల అమలు, డ్వాక్రా రుణాలు వంటి హామీలు నెరవేర్చలేదని, కాగా వాటి



విధి విధానాలపై కూడా చర్చించడం లేదని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారెంటీలని సోనియా గాంధీ సంతకంతో ఇంటింటికీ తిరిగి హామీ పత్రాలు ఇచ్చారని, పార్టీ అధినేతతో ఇచ్చిన హామీలకు కూడా దిక్కు లేదని విమర్శించారు. సుమారు 70 ప్రశ్నలతో చేపట్టిన సర్వేతో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ ప్రజలను ఆందోళలకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజల కొరకు చేసే ఈ యుద్ధంలో ప్రజలు పాల్గొని మద్దతు తెలుపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు చవ్వ శ్రవణ్, జిల్లా బీజేపీ నాయకుడు రామిడీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**పెద్ద శంకరంపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పేట మండలం జుక్కల్ గ్రామానికి చెందిన అనుసూజ కు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా మంజూరైన 33 వేల రూపాయలు రామోజీపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి కి 25 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ యదులా మాజీ ఎంపీటీసీలు దత్తు యాకూబ్, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేసే వారిపై చర్యలు తప్పవు

### వివరలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి



**ఇల్లంతకుంట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట శివారులో గంజాయితో పట్టుబడ్డ వ్యకి వివరాలను వెల్లడించారు. మహమ్మద్ ఆల్ఫహాద్ (24) గుండారం గ్రామం బెజ్జంకి మండలం అని, ప్రస్తుతం బెజ్జంకిలో వుంటుండని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లాడుతూ బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఆల్ఫహాద్ అనే వ్యక్తి చికెన్ సెంటర్ లో పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో గంజాయి కొనుక్కుని గంజాయి తాగుతూ జల్సాలు చేసేవాడు అట్టి డబ్బులు సరిపడక గంజాయి త్రాగేవారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి గంజాయికి అలవాటు పడిన వారికి అమ్మడానికి రాగ పక్క సమాచారం మేరకు ఇల్లంతకుంట ఎస్ ఐ శ్రీకాంత్ ముష్కనిపేట గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని అతని వద్ద 110గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడంజరుగుతుందని ప్రజలు ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్కోఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే కేసులు తప్పవని తెలిపారు.

## శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి: పేట ఎస్సై శంకర్

### సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ సభ్యుడు నరేష్



**పెద్ద శంకరంపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢ నమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



మహారాష్ట్రలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ బీజేపీ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు. పటాకులు పేల్చి నినాదాలు చేస్తూ స్వీట్లు పంచారు. ఆపార్టీ కార్పొరేటర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
*-మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):*

## కొనసాగుతున్న డేటా ఎంట్రీ నమోదు



**మద్దూర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మండల పరిషత్ కార్యాలయం లో డేటా ఏంటి నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఎంపీడీవో నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధి విద్యా కులగణన ద్వారా సమాచారం ఆన్లైన్ ద్వారా మండలంలోని మీసేవ ఆపరేటర్లు, డిపార్ట్మెంట్ ఆపరేటర్లు, ఇంకా ఇతర ఆపరేటర్లు భాగస్వామ్యంతో నమోదు చేస్తున్నామన్నారు. నమోదు ప్రక్రియలో పాల్గొన్న ఆపరేటర్లకు 25 నుంచి 30 రూపాయలు వరకు ఇస్తామని, డేటా ఎంట్రీ చేయడానికి ఆసక్తిగల వారు మండల ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు మంచి అవకాశం ఎంపీడీవో తెలిపారు.

## నిషేధిత గుట్కా స్వాధీనం




**నారాయణపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ టౌన్ లో వేరువేరుగా మూడు చోట్ల ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్థ గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై 2 ఆచారి మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను మక్తల్ కు తీసుకువస్తున్న సమయంలో మొత్తం ముగ్గురి వద్ద 28,040 రుపాయల గుట్కాలు పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన ప్రజలకు అమ్మిన రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి



**తూప్రాన్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ డివిజన్ అధికారి ఎస్.వెంకట రెడ్డి తూప్రాన్ సర్కిల్, మండల పరిధిలోని గత సంవత్సరం నుండి భద్రపరిచిన కేసుల రికార్డులను వివిధ ఫైల్స్ లను శనివారం తనిఖీ చేయడం జరిగింది. అంతేకాకుండా సర్కిల్ పరిధిలోని మండల పరిధిలోని పెండింగ్ లో ఉన్న ప్రతి కేసును పరిగణలోకి తీసుకోవాలని సిఐ, ఎస్ఐకి తెలిపారు.

## అంతర్గత రహదారుల నిర్మాణం కోసం వినతి



**రామడుగు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ నిధుల ద్వారా రైతుల పంట పొలాలకు అంతర్గత రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేక జీవో ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. రైతుల సంక్షేమం దృష్ట్యా పంట పొలాలకు అంతర్గత రహదారులను నిర్మించడం ద్వారా రైతులకు రవాణా సులభతరం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉన్నారు.

## ప్రజా పాలనపై కళాకారుల ప్రదర్శన



**తూప్రాన్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు శనివారం తూప్రాన్ మండలంలోని తూప్రాన్ నర్సంపల్లి వెంకటరత్నపూర్ గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు సారధి కళాకారులు జానపద పాటలచే ప్రజలకు తెలియ జేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ సెక్రటరీ కళ్యాణి, కళాకారులు బండారు నర్సయ్య, కమ్మరి నర్సయ్య గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన తూప్రాన్ మున్సిపల్ నేతలు

### చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**తూప్రాన్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిదిలోని పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించిన మున్సిపల్ నాయకులు. వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ లు మంత్రి కొండా సురేఖ ఈనెల 25న తూప్రాన్ మున్సిపల్ కు రానున్నారని మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమానికీ తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్, మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, గంగపుత్ర సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# తెలంగాణ, కర్ణాటక.. అనుసంధాన రహదారుల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి మారుమూల బషీరాబాద్ మండల కర్ణాటక సరిహద్దు ప్రాంతాలను సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో కొనసాగిద్దామని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నావంధ్గి గ్రామ శివారు నుండి కర్ణాటక రాష్ట్రంలోని హల్ కోడా గ్రామం వరకు అనుసంధాన ప్రధాన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రి డాక్టర్ శరన్ ప్రకాష్ పాటిల్ హాజరైనారు. మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటీల్ కు ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోతంగల్ గ్రామంలో కర్ణాటక విద్యా వైద్య శాఖ మంత్రి డా.శరన్ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే



బి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సహకారంతో కర్ణాటక సరిహద్దులో ఉన్న బషీరాబాద్ మండల ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. సరిహద్దు ప్రాంతాల రహదారులను నిర్మాణం చేయడం వలన ఇరు రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. సరిహద్దుల అనుసంధాన రహదారుల నిర్మాణం పూర్తి అయిన తర్వాత సేడం నుండి జెట్టూరు, పోతంగల్, బషీరాబాద్ గ్రామాల మీదుగా తాండూరు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, మాజీ జడ్పిటిసి ధారా సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ బషీరాబాద్ మండల నాయకులు కలాల్ నర్సింలు గౌడ్, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మహా విజయంతో మరోసారి రుజువైన మోడీ చరిష్మా

### చారిత్రాత్మక విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలు

**బాలాపూర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీకీ జరిగిన ఎన్నికలలో ఆ రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కు అనుకూలంగా రావడంతో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా పనిచేసిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. శనివారం మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ఫలితాలలో కనివిని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు, బీజేపీకి శుభాకాంక్షలు తెలుపుతూ మీర్పేట్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, కోడూరు సోమేశ్ ఆధ్వర్యంలో విజయోత్సవాలను టపాసులు కాల్చి స్వీట్లు తినిపించి ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజెపీ పాలిస్తున్న ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ తో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించిన ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన



హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంద్రావతి నాయక్ లీలా నాయక్, కరుణానిధి, గౌరి శంకర్, ప్రభాకర్ రెడ్డి, నాయకులు రామిడి మహేందర్ రెడ్డి, గౌరీ శంకర్, శీను నాయక్ అనిల్ కుమార్, లతాశ్రీ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం విజ్ఞప్తి



**ధర్మపురి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే,ఎంపీ కృషి చేయాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు సాంకేతిక విద్య అభ్యసించడానికి వీలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. నూతన పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు.ఈ డిసెంబర్ 14వ తేదీ నుండి డిసెంబర్ 26వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోగలరని నోటిఫికేషన్ జారీ చేసిందని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచిన ప్రజా ప్రతినిధులు తక్షణమే ఈ విషయం పట్ల దృష్టి సారించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన అన్నిరకాల అనుమతుల జీవోలు ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే మంజూరు చేయించలాన్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) కి కాలేజీ ఏర్పాటు ప్రతిపాదనలు పంపి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటయ్యేలా కృషి చేయాలన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో కలిసి ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి నాయకులు పల్లె అభిలాష్ గౌడ్,కొమ్మ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు



**రామడుగు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం రామడుగు మండలం షానగర్ గ్రామంలో స్వేరోస్ గ్రామశాఖ అధ్యక్షులు పర్లపెల్లి కిరణ్ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొంకటి శేఖర్, స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి మనోజ్ కుమార్ హాజరై కేకు కోసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సయిండ్ల కరుణాకర్, కొత్త వెంకటేష్, విల్లందుల నరేందర్ స్వేరోస్ గ్రామ నాయకులు పర్లపెల్లి గోపీచంద్, పర్లపెల్లి పరుశురాం, పర్లపెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనతోనే రిజర్వేషన్లకు శ్రీరామరక్ష

- ప్రతి ఒక్కరూ తమ కులాన్ని నిర్భయంగా చెప్పాలి
- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** 60 శాతం ఉన్న బీసీ జనాభాకు 78 సంవత్సరాలుగా ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా బీసీ కులాల లెక్కలు లేక బీసీలు అన్యాయానికి గురవుతున్నారని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్ పేర్కొన్నారు. గతంలోనూ స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 18 శాతానికి కుదించినప్పుడు హైకోర్టును ఆశ్రయించగా అప్పటి ధర్మాసనం కూడా బీసీల లెక్కలు ప్రభుత్వం ఇవ్వాలని కోరగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం లెక్కలు చూపునందుకు 18 శాతానికి స్థానిక సంస్థలు బిసి రిజర్వేషన్లు పడిపోయాయి, ఇవే కాక ఉద్యోగ రంగాల్లో, విద్యా రంగంలో బీసీలకు దక్కాల్సిన వాటా దక్కడం లేదని బీసీ సంఘాలుగా తమ ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేసామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం



రాహుల్ గాంధీ ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారంగా కుల సర్వే చేయడం బడుగు బలహీన వర్గాల తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సర్వే తో సంక్షేమ పథకాలకు ముప్పని కొన్ని ప్రతిపక్ష నాయకులు కుట్రపూరితంగా చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని ప్రతి ఒక్కరు తమ కులాన్ని తెలియజేయాలని రాబోయే తరాలకు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పొందాలంటే ఇట్టి కుల సర్వేని మనందరికీ శ్రీరామరక్షగా మారుతుందని విక్రమ్ గౌడ్ తెలిపారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయండి

### ఎమ్మెల్యే సబితకు విజ్ఞప్తి చేసిన బిఆర్ఎస్ నేతలు



**పహాడీషరీఫ్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జల్పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అభినందనలు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు షర్ఫుద్దీన్ హామెద్ బర్కత్ అలీ, మన్సూర్ అలీ తదితరులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పెండింగ్ లో ఉన్న కొన్ని అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

## డీఎస్పీగా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు



**తిరుపతి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీగా వి.శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడును కలుసుకున్నారు. తరువాత టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ తో సమావేశమయ్యారు.శ్రీనివాస రెడ్డి ఇది వరకు సూళ్లూరుపేట డీఎస్పీగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## టాటా ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఐ



**అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ కోహెడ రోడ్ లోని రైస్ మిల్ దగ్గర పద్మ నివాస్ అపార్ట్మెంట్ లో విఎస్ పి గ్లోబల్ సర్వీసెస్ అధినేత కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఏఐఏ సీనియర్ ఏజెన్సీ డైరెక్టర్ భరణి యారాడతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రాంత వాసులకు ఇన్సూరెన్సు మీద అవహగానా కల్పించి కుటుంబాలకు భద్రత కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని కందికంటి విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ అధికారులు జితేంద్ర పని కుమార్ శ్యాంరావు శ్రీధర్ మల్యాల వెంకటేశ్వర్లు, బిజినెస్ అసోసియేట్ లీడర్స్ , అడ్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌడ వన సమారాధన

## హాజరైన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, నవంబర్ 23 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం నాగుపల్లిలో జరిగిన గౌడ్ సంఘ వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ల లక్ష్మీనారాయణ మాజి ఎంపీటీసీ అంగోతు భాస్కరరావు ,మాజీ ఉప సర్పంచ్ కందిమళ్ల సర్వేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు లకావతు ఫణీంద్ర పందు,మల్లెల చరణ్ గౌడ్,కందిమళ్ల శ్రావణ్ గౌడ్, నాయుడు సురేష్, సింహాద్రి దాసు బాబు,సింహాద్రి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో కూటమి ఫలితాలు చారిత్రత్మకం

## మేడ్చల్ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు విజయ్



**మేడ్చల్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలో మహాయుతి కూటమికి ఘన విజయం అందించిన ప్రజలకు,బిజెపి కార్యకర్తలకు మేడ్చల్ మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశ ప్రజలు అందరూ భారతీయ జనతా పార్టీ నాయకుడైనటువంటి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క నాయకత్వాన్ని ఎలా సమర్థిస్తున్నారో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రపంచ దేశ విదేశాలలో భారతదేశ కీర్తి, ప్రతిష్టలు అతి ఉన్నతమైన స్థానాల్లో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి మోడీ నాయకత్వం ఎంత అభివృద్ధి దశలో దూసుకెళ్తుందో చెప్పడానికే ప్రజలు మరోసారి అధికారం కట్టబెట్టారన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్19...

## ఫుట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**ధర్మపురి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు బి.శరణ్య, జి.అశ్విత, బి.పూజ, ఐలేశ్వరి,బి.సాయి, శృతిక, హేమలత, పూజ,సుస్మిత ఈనెల 25 నుండి 27 వరకు మహబూబ్నగర్ జిల్లాలో జడ్చర్ల జరిగే రాష్ట్రస్థాయి ఎస్జీఫ్ అండర్ 19 పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమరయ్య ఎం.సంజీవరావు ఉపాధ్యాయులు అభినందించారు.

# జాతీయ పోటీలకు

# ఆల్ ఫోర్స్ విద్యార్థి



**రామడుగు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీల్లో ఆల్ ఫోర్స్ విద్యార్థి శశివర్ధన్ అండర్ 14 విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి ఈనెల 25, 26, 27 తేదీలలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి శనివారం విద్యార్థి శశివర్ధన్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మంచి నైపుణ్యాలతో ముందడుగు వేయాలని, తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నదానం

## పూజలో పాల్గొని స్వయంగా

## స్వాములకు వడ్డించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, నవంబర్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో సత్యం రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బిల్డింగ్ లో అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచితంగా రోజూ నిత్యాన్నదానం (భిక్షను) దాతల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు వేములవాడ పట్టణంలో ఉచితంగా నిత్యాన్నదానం భిక్షను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, సేవా కార్యక్రమాల్లో ముందున్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నూగురి మహేష్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, దూల సంపత్ తదితరులున్నారు.

# దేవతా స్వరూపులకు వందనాలు

## మా పాపాలు పోయేందుకు

## దానాలు చేస్తే పుణ్యాన్ని

## ప్రసాదిస్తున్న దేవతలు



**తిరుపతి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** దేవతా స్వరూపులకు వందనాలని అభయాస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి అన్నారు. శ్రీవారి భక్తులు ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారము యధావిదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ మేం దానం చేసే ప్రతిదీ మా పాపాలతో భావిస్తున్నామని అలాగే మీరు మమ్మల్ని దీవిస్తూ పుణ్యాన్ని ప్రసాదిస్తున్నారని కనుక మీరు భగవంతుని స్వరూపము అని తెలిపారు. గోవిందా గోవిందా గోవిందా. గోవింద నామాలు స్మరిస్తూ అందరూ భక్తి భావంతో మంచి చెడులను ఆశిస్తూ ఈ జన్మలో మనకిచ్చిన ఇదే అనుకుని మరి జన్మంలో మహారాజుల మంచి జీవనాన్ని గడుపుతారని ఆశిస్తామని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవా మండల అధ్యక్షులు చంద్రమౌళి,బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం సతీమణి, హేమవతమ్మ, రోహిత్ బాబు, చంద్రబాబు, సురేష్,చెర్రీ, షణ్ముఖ ప్రియ, పాకాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# రహదారులపై గుంజలు కనబడవద్దు

## తిరుపతి మున్సిపల్


## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, నవంబర్ 22 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ కాలువలను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని లీలా మహల్ కూడలి, కరకంబాడి మార్గం, కొర్లగుంట కూడలి, బ్లిస్ కూడలి,తదితర ప్రాంతాల్లో అసంపూర్తిగా వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న మురుగునీటి కాలువలను నగరపాలక సంస్థ,స్మార్ట్ సిటీ అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, వారధి నిర్మాణ పనులు, జరిగిన సమయంలో కొన్ని మురుగునీటి కాలువ పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ కాలువల వలన వర్షపు నీరు వెళ్ళడం లేదని, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. నగరంలోని రోడ్లలో ఎక్కడా గుంతలు లేకుండా గడువు లోపు పూర్తి చేయించాలని ఇంజినీరింగ్



అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈఈ చంద్రశేఖర్ మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, రమణ, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపిలు బాలాజి, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ వెల్దేవి గ్రామ అధ్యక్షుడిగా సందీప్



**అడ్డగూడూరు, నవంబరు 23 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీనీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరశురాములు అడ్డగూడూరు మండల ఇంచార్జ్ ఇటికాల అంజయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వెల్దేవి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నీర్మాల సందీప్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ జాతికి గ్రామంలో ఏ ఇబ్బంది వచ్చినా నా సహాయ శక్తుల ముందుండి పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు, మండల ఇంచార్జి ఇటికాల అంజయ్య, బోడ సత్తయ్య, బోడ పెద్ద వెంకన్న,బోడ చిన్న వెంకన్న, ఉడుగు మారయ్య, నిర్మల మారయ్య, నిర్మల వెంకటేష్, మిట్టగడుపుల యాదగిరి ఉడుగు పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పనిష్మెంట్ ఇచ్చిన వారే ప్రమోషన్ ఎట్లిస్తరు..!

- ప్రొసీడింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక పనులు చేస్తున్న డిఈఓను వెంటనే సస్పెండ్ చేయాలి
- ఎబివిపి తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్

**సిరిసిల్ల, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఎబివిపి తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసే ఉద్యోగి నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి గోడదూకి గాయాలపాలైందని డీఈవో ఆమెను బదిలీ చేశారు. రుద్రంగి కేజీబీవీలో సీఆర్పీగా విధులు నిర్వర్తించాలని గత నెలలో ఉత్తర్వులు జారీచేశారు. పక్షం రోజులు గడవక ముందే తిరిగి బోయినపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ గత నెల 29న ఉత్తర్వులు ఇచ్చారు. చొప్పదండి ఎమ్మెల్యే మౌఖిక ఆదేశాల మేరకు వీర్నపల్లిలో పనిష్మెంట్ గురైన చర్యల్లో భాగంగా రుద్రంగి సి ఆర్ పి గా అక్కడి నుండి వారం రోజుల్లో బోయిన్ పల్లి ఎస్ వోగా తీసుకున్నట్లు ఈనెల 1వ తేదీన జిల్లా విద్యాశాఖ వెల్లడించిన ఉత్తర్వుల్లో ఉండడం అందరూ గమనించాల్సిన విషయమన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యే లు, మంత్రులు చెప్పారని పోస్టింగ్ ఇవ్వడం దేనికి సంకేతం. గౌరవ హోదాలో ఉండి




ఇలాంటి తప్పుడు పనులను ప్రోత్సహించడం సిగ్గుచేటని విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. చట్టవిరుద్ధమైన పని చేస్తున్న డిఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి, లేకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. జిల్లాలో విద్యావ్యవస్థను డిఈవో గాలికి వదిలేసారు. పూర్తిగా రాజకీయ నాయకుల కనుసైగల్లోనే పని చేస్తున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను వస్తే ప్రైవేట్ స్కూల్లకు సెలవులిచ్చి, స్కూల్ బస్సులను సమావేశానికి తీసుకెళ్లినా కంటికి కనిపించనట్టే వ్యవహరించడం, జిల్లాలో తరచు ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా జాగ్రత్త లు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించనున్న మంత్రి

## మంత్రి,శాసనసభ్యుల పర్యటనను విజయవంతం చేయాలి



**ధర్మపురి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటించి ఇరిగేషన్ అధికారులతో కలిసి గ్రామంలోని రిజర్వాయర్ నిర్మించే స్థలాన్ని మంత్రి పరిశీలిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్,పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పాల్గొంటారని తెలిపారు. మంత్రి పర్యటనను ధర్మారం మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సంస్కృత భాష సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** సంస్కృత భాష సంవత్సర సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేయుటకు 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్కృత అధ్య యన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎం.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఢిల్లీ ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో మరియు డైట్ కళాశాలలో సంస్కృత భాష సర్టిఫికెట్ కోర్సుకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. సంస్కృత భాష పరిచయం లేనప్పటికీ, సంస్కృతం నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ సర్టిఫికేట్ కోర్సుకు అర్హులని చెప్పారు. గృహిణులు, విద్యార్థులు, భాషా అభిమానులు, రిటైర్డ్ అయిన ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ కోర్సులో చేరి సంస్కృత భాష వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. పూర్తి వివరాలకు సంస్కృత అధ్యయన కేంద్ర శిక్షిక లెక్కల రమని 8897393860 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# హమాలి కార్మికులకు.. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## జిల్లా సిఐటియు కమిటీ డిమాండ్



**వేములవాడ, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కోరేమ్ గ్రామంలో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అలాగే ఆరోగ్య భద్రత గుర్తింపు కార్డు ఇవ్వాలని, ముఖ్యంగా 50 ,సంవత్సరాలు పైబడిన హమాలి కార్మికులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ రూపకంగా అందించాలని, మరియు హమాలీ కార్మికుల బిడ్డల సంక్షేమంకై తోడ్పాటు అందించాలి. హా మాలి కార్మికులకు ఇల్లు లేని పేదలను గుర్తించి ఇందిరమ్మ పథకం కింద అర్హులుగా ప్రకటించి ఇల్లు నిర్మించి అందివ్వాలని తదితర డిమాండ్లతో జిల్లా సిఐటియు కమిటీ పక్షాన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, కోరే మ్ హమాలి సంఘం అధ్యక్షులుమ్యకల ఇస్తరి, సంబు వీలందర్, సంబు నరసయ్య, గీసా దేవయ్య, అలువల రాజయ్య, వట్టే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి ఎస్సైకు డిజిపి రివార్డులు




**వేములవాడ, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ కు గంజాయి కేసులలో ఉత్తమ ఇన్వెస్టిగేషన్ కనబర్చినందుకు అంతేగాక 2020 సం.లో మరిపెడ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నపుడు గంజాయి సప్లయి చేసే వారిని పట్టుకొని నిందితులను అరెస్టు చేయటం జరిగింది. ఆ కేసులలో మూడు కేసులు 2024 సంవత్సరంలో నిందితులకు శిక్ష పడినందున రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐ పి ఎస్ చేతుల మీదుగా శనివారం హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు మూడు ప్రశంస పత్రాలు, నగదు రివార్డ్ ను పొందారు.

# భద్రకాళి ఆలయంలో సామూహిక దీపోత్సవం



**వరంగల్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** వరంగల్ ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాది ,కారుల ఆదేశముల మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించారు. అందులో భాగంగా శనివారం వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం లో సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి కె.శేషు భారతి ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగినది. పాల్గొన్న మహిళ భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ అర్చకులు సిబ్బంది అందజేశారు.

# ఆన్ లైన్ ప్రక్రియకు డేటా ఆపరేటర్ల నియామకం



**తూప్రాన్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో మొత్తం 6427 ఇండ్లను సర్వే ద్వారా గుర్తించడం జరిగింది. సేకరించిన ఇండ్ల సమాచారాన్ని వివరాలను కంప్యూటర్ లో ఆన్లైన్ ద్వారా పొంది పరచుటకు గాను 32 మంది డేటా ఆపరేటర్లను నియమించడం జరిగిందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. సోమవారం నుండి పూర్తి వివరాలను డేటా ఆన్ లైన్ కార్యక్రమం కొన సాగుతుందని తెలిపారు.

# కోస్గి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు దందా

- రోగుల నుండి వసూళ్లకు పాల్పడుతున్న మాఫియా
- ఆసుపత్రిలోనే రక్త నమూనాలు సేకరిస్తున్న ప్రైవేట్ సిబ్బంది






**కోస్గి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని కృషి చేస్తుంది. నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వైద్యం కోసం నిరుపేదలు వందల సంఖ్యలో వస్తుంటారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే, సిబ్బంది రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో గత నెల రోజుల నుంచి రోగుల బ్లడ్ టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని రోగులు వాపోతున్నారు. ప్రైవేట్ ల్యాబ్ లకు చెందిన వ్యక్తులు నేరుగా ప్రభుత్వాసుపత్రికి వచ్చి రోగుల దగ్గర బ్లడ్ శాంపిల్ సేకరిస్తున్నారని అన్నారు. నిరుపేదలు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే రోగుల దగ్గర నుంచి 1500నుండి రెండు వేల వరకు వసూలు చేస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఆసుపత్రిలో రోగుల పరిస్థితులను ప్రజా సంఘాల నాయకులు అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు వైద్యం పూర్తిస్థాయిలో అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపర్డెంట్ ను వివరణ కోరగా గత నెల రోజుల నుంచి ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రోగుల టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తున్నామని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బందిని నియమించి నిరుపేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని అన్నారు. రోగుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసిన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



## రాజ్యాంగ హక్కుల రక్షణకు మాలల ఉద్యమం

- డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం మాలల ఉద్యమించవలసిన సమయం వచ్చిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. డిసెంబర్ 1న పెరేడ్ గ్రౌడ్ లో జరిగే సింహగర్జన సభను విజయవంతం చేయాలని వివేక్ వెంకటస్వామి మాల సామాజిక వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మల్కాజిగిరి ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకో వద్దు అని ఆయన అన్నారు. మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలు రెండవ అతి పెద్ద సామాజిక వర్గం అని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే తమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగంగా భాగస్వామ్యం అవుదాం అన్నారు. అనంతరం మాలల సింహగర్జన పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు, మాల సంఘం నాయకులు రాజు వస్తాదు, రావుల అంజయ్య, చెన్నయ్య, గంగాధర్ కృష్ణ, ఎలివేల గణేష్, ఉపేందర్, నీలం సతీష్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థి ఆత్మహత్య

**కాలేజీ ఎదుట విద్యార్థులు మృతుని బంధువుల ఆందోళన**

**శేరిలింగంపల్లి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** మియాపూర్ శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.షాద్ నగర్ కు చెందిన కౌశిక్ రాఘవ (17) హైదరాబాద్ మియాపూర్లోని కల్వరి టెంపుల్ సమీపం వద్ద ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కౌశిక్ హాస్టల్ గదిలో శుక్రవారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే విద్యార్థి మృతిని కాలేజీ యాజమాన్యం రహస్యంగా ఉంచింది. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు.సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థులను అదుపులోకి తెచ్చారు.కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## సంగారెడ్డిలో పర్యటించిన ఎన్నికల ప్రధాన అధికారి

**ఓటరు నమోదు మార్పులు, చేర్పులపై సూచనలు**




**సంగారెడ్డి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను పరిశీలించేందుకు శనివారం సంగారెడ్డి జిల్లాలోపర్యటించారు. ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించి, నూతన ఓటర్ల నమోదు ప్రక్రియను తగు సూచనలు చేశారు. ఆన్‌లైన్ నమోదు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.తార డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపులోబిఎల్ఓలతో సమావేశం అయ్యారు.ఫారం 6,7,8 ప్రక్రియల వివరాలపై చర్చించారు.సంగారెడ్డి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంల పరిశీలించారు.అనంతరం, సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశామయ్యారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఎస్ఆర్ 2025 ఓటర్ నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీసీ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ నిర్వహించిన కేర్ ఆసుపత్రి

**నేషనల్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్(ఐపీసీ) సర్టిఫికేట్ ప్రోగ్రామ్**




**హైదరాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** కేర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా 12వ నేషనల్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ (ఐపీసీ) సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. లక్డీ కపూల్‌లోని హాంప్షైర్ ప్లాజా హొటల్‌లో జరిగిన రెండు రోజుల (22, 23) కార్యక్రమం, ఆరోగ్య సంరక్షణ సదుపాయాల్లో రోగులను ఇన్ఫెక్షన్ల నుండి కాపాడటానికి అవగాహన పెంచడం, భద్రమైన ఆరోగ్య శ్రేయోభివృద్ధిని పెంపొందించడానికి ఐపీసీ కార్యక్రమాల ప్రాముఖ్యతను తెలియజేసింది. కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కె.హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డా.సామి(చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్), డా.ముస్తఫా అఫ్జల్(కన్సల్టెంట్-క్లినికల్ మైక్రోబయాలజీ, ఐపీసీ ప్రోగ్రామ్ డైరెక్టర్, కేర్ హాస్పిటల్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు రాజీవ్ చౌరే, గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ క్వాలిటీ, ఆపరేషన్స్, ఎస్.ఎస్.జీ, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా.రంగారెడ్డి, ఐఎఫ్‌సీఏఐ అధ్యక్షుడు డా.విన్సీ అశోక్ త్రిభువన్, నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్, కేర్ హాస్పిటల్స్ డా.ఎంఎస్.రత్నమణి, కన్సల్టెంట్ క్లినికల్ మైక్రోబయాలజిస్ట్, ఐసీఓ, అపోలో హాస్పిటల్స్ డా.సాయిశ్రుతి, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, నేషనల్ హెడ్, శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శైలేష్ మెహతా, డైరెక్టర్ ఐఎన్ ఎంసీ మెడోవేషన్, బెంగళూరు, డా.సఫా మునీర్ అహ్మద్, క్లినికల్ మైక్రోబయాలజిస్ట్, హెచ్.ఐ.సీ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.సబా జావేద్, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, రామకృష్ణ కేర్ హాస్పిటల్స్, రాయ్‌పూర్, డా.నిరుపమ పద్మజ, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్, ఐసీఓ, ఫెర్నాండెజ్ హాస్పిటల్‌తో పాటు దేశం నలుమూలల నుండి ప్రముఖ పైద్య నిపుణులు, మైక్రోబయాలజీ నిపుణులు, ఇన్ఫెక్షన్ కంట్రోల్ స్పెషలిస్టులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9లోగా రైతు భరోసా

**ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి**



**తాండూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో డిసెంబర్ 9వ తేదీలోపు అర్హులందరికీ రైతు రుణమాఫీ, రైతు భరోసా అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల తహసీల్దార్ వై. వెంకటేష్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని భరోసా కల్పించారు. బషీరాబాద్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింగ్ గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## భావన్నారాయణ బ్రహ్మోత్సవాలలో స్వామి బిందెసేవ

**పట్టణంలోని ఆలయ పుర వీధులలో గ్రామోత్సవం**



**ప్రొద్దుటూరు, నవంబర్ 23 (నిఘా న్యూస్):** పద్మశాలీయుల కుల దైవం భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి బిందెసేవ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీరామ్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,దీక్షాదారులతో ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, గాంధీ రోడ్డు, శ్రీరాములపేట మీదుగా పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం చేరుకొని, స్వామి, అమ్మవార్ల దేవతామూర్తులకు బిందెసేవ నిర్వహించి, తిరిగి పురవీధుల గుండా ఆలయానికి చేరుకున్నారు. అదేవిధంగా రామేశ్వరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయం నుండి రామేశ్వరం రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా పాత మార్కెట్ లోని చెన్నకేశవస్వామి ఆలయంలో దీక్షాదారులతో కలిసి వెళ్లి బిందెసేవ నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. సాయంత్రం ఆలయ పుర వీధులలో బిందెసేవ గ్రామోత్సవం దీక్షాదారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## హాస్టల్ వార్డెన్‌ను తరిమి కొట్టిన విద్యార్థులు

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘటన**



**శేరిలింగంపల్లి, నవంబర్ 23(నిఘా న్యూస్):** క్రమశిక్షణ పేరిట వేలకు వేలు జరిమానాలు విధిస్తున్నరంటూ ఓ హాస్టల్ వార్డన్ ను విద్యార్థులు చితక బాధిన ఘటన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చోటుచేసుకున్నది. శనివారం ఉదయం హాస్టల్ గదులను చెక్ చేసేందుకు హాస్టల్ వార్డెన్ సువశిశ రాణా వచ్చారు. క్రమశిక్షణ పేరిట వేలకు వేలు జరిమానాలు విధిస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందరూ కలిసి మూకుమ్మడిగా కలిసి దాడికి యత్నించారు. దీంతో ఆయన సెక్యూరిటీ సిబ్బందితో కలిసి అక్కడి నుంచి పరుగులు తీశాడు. అయినా విద్యార్థులు ఆయన వెంటపడి అక్కడి నుండి తరిమికొట్టారు. దీంతో వార్డెన్ సువశిశ రాణా కళ్లు తిరిగి పడిపోయాడు. ఆయనను సెక్యూరిటీ సిబ్బంది వెంటనే ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది అడ్డువస్తే వారిపై కూడా విద్యార్థులు దాడికి దిగారు. విషయం తెలుసుకున్న గచ్చిబౌలి పోలీసులు హెచ్‌సీయూకు చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకు వచ్చారు.

## శివాలయం లోపలి నుండి వెళ్తున్న డ్రైనేజీ లైన్

- మార్చాలని జలమండలి అధికారులను కోరిన కార్పొరేటర్ సబిత
- శివాలయంలో నిలిచి పోతున్న డ్రైనేజీ నీరు



**మల్కాజిగిరి, నవంబర్ 23 (నిఘా న్యూస్):** ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం పరిధి దినకర్ నగర్ అధికారులతో కలిసి కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పర్యటించారు. శివాలయంలోపల నుండి వెళుతున్న ఓపెన్ నాలా సమస్యను పరిశీలించారు. ఓపెన్ నాలా పొంగి శివాలయం లోపలికి మురుగు నీరు వెళుతున్న పటిస్థితిని వాటర్ బోర్డు అధికారులకు కార్పొరేటర్ వివరించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకువాలని ఆమె జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు జీఎం సునీల్ ,డిజిఎం సాంబయ్య, మేనేజర్ కృష్ణమాచర్య ,శేఖర్ , కాలనీ నాయకులు లోకేష్,వరప్రసాద్, సత్య నారాయణ, విజయ్, కిరణ్,సుధాకర్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి... రాజకీయ జీవితం లేకుండా చేయాలి

**చర్లపల్లి జైల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రైతులను పరామర్శించిన కేటీఆర్**



**హైదరాబాద్, నవంబర్ 23 (నిఘా న్యూస్):** చర్లపల్లి జైల్‌లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. మాజీ మంత్రులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభుపూర్ రాజు , మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయిజన్ శేఖర్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ చర్లపల్లి జైలు వద్ద మీడియాతో మాట్లాడారు. పేద, గిరిజన, బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి జైలు పాలైన మా నరేందర్ రెడ్డి ని చర్లపల్లి జైల్లో పరామర్శించాం, రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరి కారణంగా చేయని తప్పుకు జైల్లో నరేందర్ రెడ్డి శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. పట్నం నరేందర్ రెడ్డిని కలిసినప్పుడు ఆయన తన గురించి కాకుండా 30 మంది అమాయక రైతులను విడిపించండని చెప్పారు. అందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. కొడంగల్‌లో దళిత, గిరిజన, బహుజన భూములు గుంజుకొని అక్కరలేని ఫార్మా విలేజ్‌ను రుద్దుతున్నారు. వారికోసం పోరాటం చేయండని చెబుతూ బాధ పడుతున్నారు.

సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులు జైల్లో ఉన్నారు. కానీ కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో అర్ధరాత్రి పూట ఇళ్లపై పడి మహిళలు, పిల్లలపై అరాచకాలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ 85 ఏళ్ల సాయిరెడ్డి అనే వ్యక్తిపై పగబట్టారు. రేవంత్ రెడ్డి కోసం ఆయన మొన్నటి ఎన్నికల్లో పని చేశారు. కానీ ఆయన ఇంటికి అడ్డంగా గోడకట్టి తోవ లేకుండా చేశారు. ఆ క్షోభ, అవమానంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. నియంతలు, దుర్మార్గుల పాలనలోనే ఇలాంటి సంఘటనలు చూస్తుంటాం. గతంలో మేము అధికారంలో ఉన్నాం. ఎప్పుడైనా ఇలాంటి ఘటనల గురించి విన్నామా అని ప్రశ్నించారు. సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే నీ సామ్రాజ్యమా, నువ్వు చక్రవర్తివా వెయ్యి ఏళ్లు బతకటానికి వచ్చావా? సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే నేను ఆడింది ఆట, పాడింది పాట అంటే కుదరదు. నువ్వు నియంత కాదు. నువ్వు చక్రవర్తి కాదు. నీలాంటి వాళ్లు చాలా మంది కొట్టుకుపోయారు. నువ్వు కూడా కొట్టుకుపోతావని కేటీఆర్ స్పష్టం చేశారు. శిశుపాలుడి తప్పులను ఆనాడు లెక్కించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు, రేవంత్ రెడ్డి పాపాలను ప్రజలు ఇప్పుడు లెక్కిస్తున్నారు.

భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరుతో దౌర్జన్యాలు, పేద, గిరిజన రైతుల కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా పోలీసులు దాడి చేస్తున్నారు. అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా దౌర్జన్యం చేస్తూ సాయిరెడ్డి, గురువా రెడ్డి లాంటి వాళు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేశారు. సొంత గ్రామంలో చేస్తున్న అరాచకాల పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది. నీ కన్నా పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారు. మా నేత నరేందర్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నాడు. పేదలు, గిరిజన రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరాడు. మహబూబాబాద్‌లో మేము చేపట్టనున్న ధర్నా బాగా చేయాలంటూ మాకు ఉత్సాహానిచ్చారు. నరేందర్ రెడ్డికి, చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక కేసీఆర్ ఉన్నాడు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డి మిమ్మల్ని నాలుగు రోజులు జైల్లో పెట్టవచ్చు. కానీ ఆయనకు మళ్లీ రాజకీయ జీవితం లేకుండా చేసే బాధ్యత మీ మీద ఉందని పేర్కొన్నార

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com